

# నవభూమి

జిల్లా అనుబంధం

09 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


# మరింత దృఢంగా మావో ఆలోచన విధానం

## నేడు కామ్రేడ్ మావో 48వ వర్ధంతి




ఆవునూరి మధు

**ఖమ్మం-నవభూమిబ్యూరో:** ప్రపంచ కార్మిక వర్గ సిద్ధాంత మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ మావో చైనా కమ్యూనిస్టు పార్టీకి, ఆ దేశ ప్రజలకు దిక్సూచిగా నిలిచాడు. 1976 సెప్టెంబర్ 9న ఆయన మరణించాడు. కామ్రేడ్ మావో జడంగ్ 1893 డిసెంబర్ 26వ తేదీన హునాన్ రాష్ట్రంలోని షియాంగ్ టాంకస్టీ లోని శావోషాగ్ అనే గ్రామంలో పేద రైతు కుటుంబంలో జన్మించాడు. మావో తండ్రి పేరు మాహొషా న్ షాంగ్. ఎనిమిది సంవత్సరాల వయసులో కామ్రేడ్ మావో షాన్ లోని వీధి బడిలో చేరి చదువును ప్రారంభించాడు. ఆ బడిలో సాంప్రదాయ పద్ధతిలో చదువు నేర్పేవారు. 10 సంవత్సరాల వయస్సు రాకముందే చైనా పురాతన నవలలను చదవడం ప్రారంభించాడు. ఆనవలలు ఫ్యూడల్ విధానాన్ని విమర్శిస్తూ తిరుగుబాటును ప్రోత్సహిస్తుండేవి. వీధి బడి ఉపాధ్యాయునికి అవంటే చాలా ద్వేషం. మావో తండ్రికి కూడా అవి ఇష్టం ఉండేది కాదు. మావో క్లాసులలో కూడా ఆ పుస్తకాలను దొంగచాటుగా చదివేవాడు. అంత చిన్న వయసు నుండే మావో పుస్తకాల పురుగు. మావో దుస్తులను చూసి తోటి విద్యార్థులు ఎగతాళి చేసేవారు. ఆయన పుస్తకాలు బట్టలు దాచిపెట్టేవారు. ఇలా అనేక అవమానాలకు గురయ్యాడు. అయినప్పటికీ తన చదువును పట్టుదలతో కొనసాగించాడు. ఐదు నెలలలోనే ఉపాధ్యాయులు, ఇతర విద్యార్థుల మన్ననలను పొందగలిగాడు. అప్పటినుండి ఉపాధ్యాయులు మావో అంటే ఇష్టపడేవారు. సంప్రదాయక పద్ధతిలో ఆయన మంచి వ్యాసాలు రాసేవాడు. వాటిని ఉపాధ్యాయులు మెచ్చుకునేవారు. ఆయన తెలివిగల విద్యార్థిగా పేరుపొందాడు. శరీరం ఆరోగ్యవంతంగా దృఢంగా ఉండాలంటే వ్యాయామం చేయవలసిన అవసరాన్ని గురించి మావో 1916లో వ్యాయామం గురించి ఒక అధ్యాయనం అనే వ్యాసం రాశాడు. ఇది 1917 ఏప్రిల్ లో నవ యువతి పత్రికలో ప్రచురించబడింది. మావో రాసిన ముఖ్యమైన వ్యాసాల్లో ఇది మొదటిది. మావో రచనల సంపుటలో ఇది ప్రచురించబడలేదు. ఐనా ఇప్పటికీ మావో భావాల అభివృద్ధి క్రమంలో ఈ వ్యాసానికి చాలా ప్రాముఖ్యత ఉంది. మావో జీవితం చాలా దుర్భరంగా గడిచింది. 1920 ఏప్రిల్ నుండి జులై వరకు దాదాపు 4 నెలలపాటు మావో షాంఘయ్ లో ఉన్నాడు. అక్కడ ఆయన జీవితం అత్యంత దారుణంగా ఉండేది. బ్రతికేందుకు ఆయన కూలి పనులు చేసేవాడు. బట్టలు ఉతికే షాపులో (ల్యాండ్రి) ఆయన పనికి కుదిరాడు. బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం వాటిని యజమానులకు అందించడం ఆయన పనులు. ఆయన రోజుకు 12 నుండి 14 గంటలు పని చేసేవాడు. బట్టలు ఉతికే ప్రదేశం నుండి యజమానుల ఇండ్లకు దాదాపు 10 మైళ్ళ దూరం ఉండేది. సరాసరిన మావో ప్రతిరోజు అంత దూరం ప్రయాణం చేయవలసి వచ్చేది కొన్నిసార్లు ఆయన ట్రాన్ల మీద ప్రయాణం చేసేవాడు. ఆయనకు నెలకు 12 నుండి 15 డాలర్ల జీతం ఇచ్చేవారు. ట్రాన్లలలో ప్రయాణ ఖర్చులకు గాను దాదాపు 8 డాలర్లు ఖర్చు చేసేవాడు. మిగతా మిగిలిన కొద్ది డబ్బుతో అతికష్టం మీద జీవితాన్ని గడిపేవాడు. రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తూ నిరుపేదగా జీవిస్తున్నప్పటికీ ఆయన రాజకీయ చర్చలు మాత్రం మానుకోలేదు. షేన్ డూక్ తో హునాన్ రాష్ట్ర స్వయం ప్రతిపత్తి గురించి మాట్లాడాడు. అంతకన్నా ముఖ్యమైన విషయం బీజింగ్ లో ఆయన చదివిన మార్క్సిస్టు గ్రంథాల గురించి చన్తో వివరంగా చర్చించాడు. చన్ భావాలు మావోను చాలా ప్రభావితం చేశాయి.

అప్పటినుండి మావో పూర్తిగా మార్క్సిస్టు అయ్యాడు. మావో హెడ్ గాడ్సనో తో ఇలా అన్నారు 1920 ఎండాకాలం ముందు నుండి సిద్ధాంతరీత్యా కొంతమేరకు ఆచరణలోను నేను మార్క్సిస్టు అయ్యాను అప్పటినుంచి నన్ను నేనే మార్క్సిస్టునని భావించాను అని. షాంగై లో ఉన్న కాలంలో చన్ తో చర్చలు సాగిస్తూనే చిన్న గ్రూపు సమావేశాలకు, రాత్రిపూట రహస్య సమావేశాలకు హాజరయ్యారు. షాంగై లోని ఇతర మార్క్సిస్టులతో పరిచయాలు ఏర్పరచుకున్నారు. 1920 మే నెలలో కోమ్టినర్ ప్రతినిధులు షాంగై వచ్చి శాండ్ సు తో చర్చలు జరిపి మొదట కమ్యూనిస్టు గ్రూపును నిర్మించడంలో సాయం చేశారు. అప్పుడు మావో చెంగైలోనే ఉన్నాడు. బహుశా ఆయన కూడా మొదటి సమావేశంలో పాల్గొని ఉండవచ్చు. 1920 జూలై నెలలో మావో పరిపూర్ణమైన మార్క్సిస్టుగా మార్పు చెంది షాంగై నుండి షాఫ్ షా చేరుకున్నాడు. కామ్రేడ్ మావో అర్ధవలస అర్ధ ఫ్యూడల్ స్వభావం కలిగిన విశాల దేశమైన చైనా పరిస్థితులకు మార్క్సిస్టు సిద్ధాంతాలను అన్వయించి చైనా విప్లవ వ్యూహం ఎత్తుగడ రూపొందించాడు. చైనా విప్లవాన్ని విజయవంతంగా నిర్వహించాడు. పాత చైనాను నవ చైనాగా తన నాయకత్వంలో రూపొందించాడు. తర్వాత చైనా నిర్దిష్ట పరిస్థితులకు తగిన విధంగా సోషలిజం నిర్మించే విధానాలను రూపొందించాడు. సోషలిజం నుండి కమ్యూనిజనికి అభివృద్ధి చెందే పరివర్తన దశకి సంబంధించిన సిద్ధాంతాన్ని విధానాలను రూపొందించాడు. సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా లాంటి పీడిత దేశాల ప్రజలు స్వాతంత్రం కోసం, విముక్తి కోసం చేసే పోరాటాలకు అవసరమైన సిద్ధాంత మార్గదర్శకత్వాన్ని, ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని, సంపూర్ణ మద్దతును అందించాడు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో విద్రోహి 'కృచ్ఛేవ్' నాయకత్వంలో తలెత్తిన అవకాశవాద రివిజనిస్ట్ సిద్ధాంత ధోరణికి వ్యతిరేకంగా గొప్ప చర్చ నిర్వహించాడు. కామ్రేడ్ మావో ఇంటా బయట గల రివిజన్ నిష్ఠులకు వ్యతిరేకంగా తీవ్రమైన సిద్ధాంత పోరాటం సాగించాడు. ఈ సందర్భంలో 9 వ్యాఖ్యానాలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి అందించి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో బృహత్తర చర్చ సాగించారు. తద్వారా మార్క్స్, ఎంగిల్స్, లెనిన్,స్టాలిన్ బోధనల సారాంశాన్ని తేలికగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి అందించాడు. వాటి పవిత్రతను కాపాడుటకు కృషి చేశాడు. కృచ్ఛేవ్ రివిజనిజం ఎంత భయంకరంగా దాడి చేసిన, సహాయ్యాన్ని నిలిపివేసిన, బెదిరించిన, లొంగకుండా మార్క్సిస్టు లెనినిస్టు వర్గ పోరాట సిద్ధాంతాన్ని కాపాడటంలో ధీరుడుగా నిలబడ్డాడు. ప్రపంచంలో వర్గ పోరాటం ఉన్నంతకాలం సోషలిస్టు రాజ్యంలో కూడా వర్గాలు,వర్గ పోరాటం అనివార్యంగా ఉంటాయని బోధించాడు. కమ్యూనిస్టు పార్టీలోని రివిజనిష్ఠ శక్తులే బూర్జవా వర్గ పోరాటానికి

# అన్నివిధాల అండ

- ముంపు బాధితుల ఇంటింటికి తిరిగి వారిని ఓదార్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి









**ఖమ్మం నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 8:** ఆదివారం ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురం లో కేంద్ర, రాష్ట్ర మంత్రులు శ్రీ కిషన్ రెడ్డి, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు పర్యటించి ముంపు బాధితుల ఇంటింటికి తిరిగి వారిని ఓదార్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివిధాల అండగా నిలుస్తాయని, బాదితిలకు మంత్రులు ధైర్యం చెప్పారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం రాకాశితండా గ్రామంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముంపు బాధితుల ఇంటింటికి తిరిగి వారిని ఓదార్చి, ప్రభుత్వం అన్నివిధాల అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. అనంతరం కందకట్ల ఫంక్షన్ హాల్లో ముంపు బాధితులకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. వారి వెంట హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ భారీవర్షం



**ఖమ్మం-నవభూమిబ్యూరో:** ఖమ్మం నగరం మరోసారి భయం గుప్పెట్లో విలవిల్లాడుతోంది. వారం రోజుల కిత్రం వచ్చిన వరదలకు సర్వం కోల్పోయిన ప్రజలు ఇంకా కోలుకోకముందే మరో దెబ్బ తగిలే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కుంభవృష్టిని తలపించేలా ఖమ్మం జిల్లాలో శనివారం మధ్యాహ్నం నుంచి నిర్విరామంగా కురుస్తున్న భారీ వర్షాలతో ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది. ఎగువన నుంచి వస్తున్న వరద కారణంగా ఖమ్మం మున్నేరు ప్రవాహం శనివారం రాత్రే మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువైంది. దీంతో అధికారులు అప్రమత్తమై దాని పరీవాహక ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. మైకులతో ప్రజలను అప్రమత్తం చేస్తూ వెంటనే ముంపు ప్రాంతం నుంచి ఇళ్లను ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. రాష్ట్ర మంత్రులు కూడా ముందస్తు పర్యటనలు రద్దు చేసుకుని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

# ఎస్టీ హాస్టల్ పిల్లల మధ్య ఎమ్మెల్యే కోరం జన్మదిన వేడుకలు

## జన్మదినం సందర్భంగా హాస్టల్‌కు టీవీ వితరణ చేసిన చైర్మన్ డీవీ దంపతులు






**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ఎస్టీ బాలికల హాస్టల్ నందు ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా హాస్టల్ పిల్లల కోరిక మేరకు 42 ఇంచుల టీవీ వితరణ చేసినా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు- బేబీ భార్గవి దంపతులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, అంకపాక నవీన్, ఆజాం, కాంగ్రెస్ నాయకులు ఎర్రా ఈశ్వర్, ఏజెపి కలవల సుధాకర్ పాల్గొన్నారు.

# నరుకుళ్ళకు మాజీ మంత్రి సంభాని నివాళులు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 8 :** సీనియర్ రాజకీయ నాయకుడు, స్నేహశీలి నరుకుళ్ళ వసంతరావు (పటేల్) కు మాజీ మంత్రి కాంగ్రెస్ నేత సంభాని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం జరిగిన నరుకుళ్ళ దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సంభాని మాట్లాడుతూ పటేల్ గా ఈ ప్రాంత ప్రజలకు నరుకుళ్ళ చిర పరిచితుల అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు వసంతరావు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, కొర్రపాటి సాల్మన్ రాజు, గోళ్ళ అప్పారావు, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, సమ్మయ్య, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, వెలిశాలి వెంకటాచారి, సురేష్, రేపాగా నరసింహం, నాగరాజు సమీర్ పాల్గొన్నారు.

# హైడ్రా హెచ్చరికలతో బలరామ్ నగర్ వాసులు ఆందోళన

**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** చెరువుల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ నాలాల పరిధిలో ఇల్లు నిర్మించుకున్న వారి గుండెల్లో గత కొన్ని రోజులుగా హైడ్రా రైలు పరిగెత్తి స్తుందని ఈ నేపథ్యంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని రామకృష్ణా పురం చెరువు దాని కింద ఉండే బలరామ్ నగర్ తదితర కాలనీలలో హైడ్రా కూల్చివేతల భయం నీడలా వెంటాడుతోంది ఈ నేపథ్యంలో ఆదివారం పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేశారు

# యస్ఆర్‌బిజీయన్‌ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం

- ఘనంగా గెంటేల నారాయణరావు వర్ధంతి
- రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ
- హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు






**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 8:** యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పిస్తూ యస్.మణిభూషణా చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాది గా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నోప్రొఫెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ %౦%బిజీయన్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13రకాలపిజీ కోర్సులు కళాశాలలలో ఉన్నా,అధ్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు, ఐటి హబ్ తరలింపేవక్షంలో ఆభవనాలు కళాశాలకు కేటాయించాలని కోరారు. కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కదారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థల అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు", "చదువులమ్మ ఒడిలో జ్ఞాపకాలం పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావులు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ యాంకర్ పూజారి గణశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిథులు ప్రారంభించారు. కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు.అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య, కాళ్ళ కట్ట జాన్, గోవింద్, రచయిత దీకొండ చంద్రకళ, రిటైర్ న్యాయమూర్తి మాదార్, బిచ్చల తిరుమల రావు , తదితర పూర్వ విద్యార్థులు ప్రసంగించారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

- వరద బాధితులకు అండగ ఉంటాం
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




**పాల్వంచ సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు రైతులకు భరోసా నిచ్చారు. పాల్వంచ ప్రెస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకుంటామన్నారు. ఫీల్డ్ విజిట్ చేసి పంట నష్టంపై వివరాలు సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పాపాన పోలేదని, కాని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు, ఒక్కో ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందజేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి వివరాలు సమర్పించాలన్నారు.

**శాశ్వత పరిష్కారం చూపుతాం**

వరద ప్రభావిత ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి పునరావాసం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, దృష్టికి, ఈ విషయాన్ని తీసుకెళ్లి స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ లతో మాట్లాడి ప్రభుత్వ స్థలం ఇప్పించడంతో పాటు, ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ పథకం కింద ఇప్పిస్తామని, ఎస్సీ, ఎస్టీలకు అయితే ఆరు లక్షల రూపాయలు ఇప్పిస్తామన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగుతున్న నదులు, వాగులు దాటే ప్రయత్నం చేయొద్దన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎస్టీ సెల్ నాయకులు బట్టు మురళి, బీసీ నాయకులు బొబ్బిశెట్టి సాంబయ్య, మైనారిటీ నాయకులు ఇమ్మాన్యుయేల్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, భార్గవ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 8:** గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్‌లోని మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, గంగారం పెద్ద చెరువు, మియాపూర్ గుర్నాథం బేబీ పాండ్, కాయిదమ్మ కుంట, దుర్గం చెరువుల వద్ద గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను శనివారం జోనల్ కమీషనర్ పరిశీలించారు. శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద రెడ్డి, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి, జోనల్ ఎస్ఈ కె.శంకర్, ఈఈలు జికెడి ప్రసాద్, కెవిఎన్ రాజు, డీఈలు,ఏఈలు, ఎఎంఒహెచ్ లు, శానిటరీ సూపర్వైజర్లు, స్ట్రీట్ లైట్స్, ఎంటమాలజీ, యుబిడి విభాగం అధికారులు, రామ్‌కీ ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి జడ్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ప్రతి చెరువు వద్ద సరిపడా క్రేన్లు ఏర్పాటు చేయాలని, తగినంత మంది సిబ్బందిని నియమించాలని అధికారులను జడ్సీ ఆదేశించారు. డిప్యూటీ కమీషనర్లు, అన్ని కార్యాచరణలను సమన్వయంతో అమలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా సురక్షితమైన, పర్యావరణహితమైన నిమజ్జనం కోసం శానిటేషన్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది, ఫాగింగ్ యంత్రాలు, ఇతర అవసరమైన పరికరాలు అందుబాటులో వుండాలని సూచనలు చేశారు.

## నాగరాజు కుటుంబానికి భవన నిర్మాణ సంఘం వారు చేయూత



**బూర్గంపాడు సెప్టెంబర్ 8 నవభూమి:** మండల పరిధిలో మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నందిపాటి నాగరాజు కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధ పడుతూ అనేక హాస్పిటల్ కి వెళ్లి ఎంతో డబ్బు ఖర్చు చేసిన నాగరాజు అనారోగ్యం తగ్గలేదు. అలానే తన భర్తను బ్రతికించు కోవాలని భార్య పడ్డ కష్టాలు అంతా ఇంతా కాదు. భార్య ప్రయాసానికి ఉపయోగం లేకుండా పోయింది. తన భర్త ఈ లోకాన్ని విడిచిపోయాడు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న నాగరాజు లేని లోటు ఎవరూ తీర్చలేరు. ఎంతో కష్ట పడి పని చేసి వారిని చాలా బాగా చూసుకునే వాడని ఆమె చెప్పడం జరిగింది. సుతారు పని చేసుకునే జీవనం కొనసాగిస్తున్న నాగరాజు అనారోగ్యంతో చనిపోవడం వలన విషయం తెలుసుకున్న భవన నిర్మాణం సంఘం వారు, తన తోటి సుతారి మేస్త్రి లు నాగరాజు అంత్యక్రియలను దగ్గర ఉండి జరిపించారు. నాగరాజు భార్య కు భవన నిర్మాణ సంఘం వారు మూడు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం సంఘం అధ్యక్షులు బత్తుల వెంకటరావు, సెక్రెటరీ పొక్కుల రవి, ట్రెజరర్ పొందు దినేష్, ఉపాధ్యక్షులు చందు, నిర్మాణ కార్మికులు పాలొగొన్నారు

## వనమా కాలనీలో వీధిలైట్లు మంజూరు చేయండి

### నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్జెకె అహ్మద్



**పాల్వంచ సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి–** పట్టణ పరిధిలో ఉన్న వనమా కాలనీ ప్రధాన రహదారిలో వీధిలైట్లు మంజూరు చేయాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, జై తెలంగాణా ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్ లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఆదివారం క్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల్వంచ పట్టణం లోని కాంట్రాక్టర్స్ కాలనీ కేఎల్ఆర్ బీ ఫార్మసీ కాలేజ్ పక్కనగల చెరువు కట్ట పైనుండి వనమా కాలనీలోకి వచ్చే ప్రధాన రహదారిలో వీధిలైట్లు లేక అనేక సంవత్సరాలుగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలోకి రావడానికి ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో కాలనీ లోని చిన్నారులు, వృద్ధులు, మహిళలు, పురుషులు రాత్రి పూట ప్రయాణిస్తున్న సమయంలో పలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. చీకటిలో చెరువు కట్ట పై విష సర్పాలు సంచరిస్తున్నాయి, ఆ ప్రాంతం చీకటిగా ఉన్నందున ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు ఆకతాయిలు మద్యం సేవించి, న్యూసెన్స్ కు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ రోడ్డులో వీధిలైట్లు లేకపోవడంతో బాటసారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వనమా కాలనీ ప్రధాన రహదారిలో వీధిలైట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో వనమా కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, వనమా కాలనీవాసులు సయ్యద్ అక్బర్, యండి అహ్మద్, ఓం ప్రకాష్, కొత్త సిద్ధారెడ్డి, ఆర్ చిమ్మి నాయుడు, వెంకటేశ్వర్లు, ఏవి రాఘవ, యండి ఏజాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన ప్రజా ఆరోగ్యం

- గ్రామాల్లో వెంటనే హెల్త్ క్యాంపులు నిర్వహించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి సెప్టెంబర్ 8 నవభూమి:** గ్రామీణ ప్రాంతాలలో పడకేసిన ప్రజావైద్యం. ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతుంటే ప్రభుత్వానికి పట్టదనని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతనలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని గ్రామీణ ప్రాంతాలలో దోమలు నివారణకు శానిటేషన్ పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు వణికిపోతున్నారని వెంటనే హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. విష జ్వరాలతో ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, ఒక ప్రక్కన అధిక వర్షాలతో జానజీవనం కఠినంతరంగా వున్న విపత్కర పరిస్థితులలో ప్రజల ఆరోగ్యం పై కనీస బాధ్యత లేకపోతే తిరుగుబాటును ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల బ్లెడ్ టెస్టులు నిర్వహించాలని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, వూకంటి రవికుమార్, నిమ్మల మధు, మాలోతు రావూజ, గొగ్గల రవికుమార్, గోపగాని లక్ష్మీ నరసయ్య, కుంజ రామ్మూర్తి, కీసరి వెంకట్రావు, తిరుపతమ్మ, వర్సా శ్రీరాములు, సున్నం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులను కేంద్ర , రాష్ట్ర ఆదుకోవాలని మంత్రులకు వినతి

- మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు



**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 08–** ఆగస్టు 30న కురిసిన అతి భారీ వర్షాలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామం కొట్టుకుపోయిన దాని అలాంటి రాకసి తండను తక్షణమే ఆదుకోవాలని బొగ్గు, మరియు గనుల శాఖ కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి గారికి , తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి గార్లకు సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ బృందం రాకాసి తండా వచ్చిన మంత్రులకు వినతి పత్రం అందజేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు రాకాసి తండా ఆగస్టు 30 తారీఖున వచ్చిన అకాల వర్షం వల్ల వచ్చిన వరదలకు తండా మొత్తం ఇల్లు మరియు పశువులు మేకలు గొర్రెలు మరియు ఇళ్ళల్లో ఉన్న ధన ధాన్యం సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలినారు వ్యవసాయ భూములు మొత్తం భూమి కొతకు గురై అన్ని రకాల పంటలు కోల్పోయినారు కావున ఈ కింది డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వెంకటేశ్వరరావు అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు 25000 వాణిద్య పంటలకు ఎకరానికి 50,000 చొప్పున పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి . భూముల వరద తాకిడికి భూమి కోతలకు ఇసుకమేటలకు గురైన భూములను సదులు చేసుకొనుటకు ఎకరానికి నాలుగు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి . రాకాసి తండా ప్రజల కోరిక మేరకు పిండిప్రోలు లేదా తిప్పారెడ్డిగూడెం రెవెన్యూ గ్రామాల్లో కుటుంబానికి ఒక్కంటికి రెండు కుంటల ఇళ్ల స్థలం చూపించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇల్లు చేపట్టాలి . ఆకేరు నదిపై నిర్మించిన సీతారాం ప్రాజెక్టు (నీళ్ల తోటి) తక్షణమే తొలగించాలి . 16 2 2016 గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారాం ప్రాజెక్టు రోళ్ళపాడు బయ్యారం మీదుగా పైనుండి శ్రీరామసాగర్ (%ూాా=ూ్రా%) కాలువ డిపిఎం 60 కెనాల్ అనుసంధానం మరియు తానంచర్ల కి లింకు కలపాలి పాత డిజైన్ కొనసాగించాలి . పునరావసం కల్పించే వరకు ప్రభుత్వమే బాధ్యత వహించి అన్నీ ఏర్పాట్లు కల్పించాలి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. జిల్లా నాయకులు రేపాకుల శివలింగం. మల్లీది నాగేశ్వరరావు. కమ్మ కోమటి నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు. మారుతి మల్లయ్య. పోలే పొంగు ఉప్పలయ్య. అశోక్ తదితరులు.

# కాంగ్రెస్ పార్టీ నూతన టిపిసిసి అధ్యక్షుడికి సన్మానం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 08( నవభూమి):** కాంగ్రెస్ పార్టీ నూతన టిపిసిసి అధ్యక్షున్ని సన్మానించిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, సౌధాని భూమన్న యాదవ్ లు. ఆదివారం హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బి.మహేష్ గౌడును మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో మంచిర్యాల జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, మరియు సర్పంచులు ఫోరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వ్యవస్థాపకుడు సౌధాని భూమన్న యాదవ్ లు కలిసి మర్యాదపూర్వకంగా ఘనంగా శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇండియా పిసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ, మరియు మాణిక్రావు ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బీసీ బిడ్డ కు ఇంత పెద్ద పదవి ఇచ్చిన సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఇది బీసీలకు ఒక పండగ అని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం



వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, సర్పంచుల ఫోరం సంగం రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు సౌదని భూమన్న యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ లు పాల్గొన్నారు.

# గణపతి మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న, తుళ్లూరి బ్రహ్మయ్య, సీఐ అశోక్ రెడ్డి





**అశ్వాపురం సెప్టెంబర్ 8 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రం చవిటిగూడెంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించు శ్రీ వరసిద్ధి విజయ విగ్నేశ్వర స్వామి వారి అష్టమ మహోత్సవ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని గజమాలతో సత్కారించిన జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాడబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శి నూకల లింగయ్య, ఉపాధ్యక్షులు బూతం వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శులు వలబోజు మురళీకృష్ణ, కోర్లకుంట శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు నక్కనబోయిన పాపారావు, గ్రామస్తులు, భక్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

## మట్టి విగ్రహాలనే పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి, దోసపాటి పిచ్చేశ్వరరావు



**అశ్వాపురం సెప్టెంబర్ 8 నవభూమి:** అశ్వాపురం మండల ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా శనివారం అశ్వాపురం సెంటర్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఈ సందర్భంగా దోసపాటి పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ మీరు చేసే ప్రతి కార్యం ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయం చేకూరాలని, వినాయక చవితి పండుగ రోజున మీరందరూ ఆనందంగా గడపాలని మనసారా కోరుకుంటూ అశ్వాపురం మండలం వాసులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఆదిదేవుడు వినాయకుడి ఆశీస్సులే మనందరికీ శ్రీరామ రక్ష

■ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల







**పాల్వంచ సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** అందరి దైవమైన ఆదిదేవుడు వినాయకుడి ఆశీస్సులే మనందరికీ శ్రీ రామరక్ష అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. వినాయక చవితి సందర్భంగా శనివారం పాల్వంచ లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల మండపాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ, గాంధీనగర్, శివనగర్, రాంనగర్, కాంట్రాక్టర్స్ కాలనీ, బొల్లోరిగూడెం, మార్కెట్ ఏరియా, రాహుల్ గాంధీనగర్, చాకలి బజార్, వర్తక సంఘం ప్రాంతాల్లోని సుమారు 25 మండపాల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మానవులు తలపెట్టే ఏ శుభకర్యమైనా గణేశుని పూజతోనే మొదలు పెడతారన్నారు. గణేశుని ఆశీస్సులుంటే సకల మానవాళికి అంతా శుభమే జరుగుతుందని అన్నారు.

**కొత్వాలను సన్మానించిన ఉత్సవ నిర్వాహకులు**

గణపతి మండపాల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను ఆయా ప్రాంతాల ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొత్వాల సత్యనారాయణ, మండల, పట్టణ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎసవీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, చిన్న పండు, గంధం నరసింహారావు, కేశబోయిన కోటేశ్వరరావు, బాడిశా శంకర్ రావు, కొత్తపల్లి సోమయ్య, ఎన్ పి నాయుడు, మల్లేష్ నాయుడు, సకినాల రాము, చావా శ్రీను, డిష్ ప్రసాద్, నాని, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రభుత్వంగా ఉండాలి

■ మండలంలో వరద ప్రాంతాల పరిశీలన

■ ప్రజలకు నేనున్నానంటూ మనోధైర్యం నెలకొల్పిన వైనం

■ చింతకాని మండల పర్యటలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 8:** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని మత్కేపల్లి, జగన్నాధపురం, నాగులవంచ, తిమ్మినేనిపాలెం, పాతలపాడు గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అత్యంత సాహసోపేతంగా గండ్లు పడ్డ ప్రాంతాలకు నడిచి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్కేపల్లి బ్రిడ్జి వద్ద కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే మరమ్మత్ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. జగన్నాధపురం తుమ్మలమ్మ చెరువు ప్రవాహానికి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించి పంట నష్టం జరిగిన రైతులను వివరాలను మండల వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా నివేదిక సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు. మండలంలోని వాగులు, కుంటలు చెరువులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ప్రవాహాలకు దూరంగా ఉండాలని మండల ప్రజలను కోరారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాలను మండల నాయకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మున్నేరు వరద ప్రవాహానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం సాయం అందజేస్తుందని అన్నదాతలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. వర్షాలు భారీగా పడుతున్న నేపథ్యంలో మండల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ స్తంభాల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే పొలాలకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, మండల వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్య, ఏవో కాసరి అనిల్ కుమార్, ఎంపీడీవో ఆర్ ఐ ఏఈవోలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల నాయకులు కొప్పుల గోవిందరావు, మడుపల్లి భాస్కర్, బందెల నాగార్జున, కంచం కోటేశ్వరరావు, బొర్రా ప్రసాద్, ఓర్సు వీరభద్రం తిరుపతి అంజయ్య కోరపాటి కిషోర్, కిలారి మనోహర్ బాబు, షేక్ అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.









# ఎస్ఎస్ రియల్ ఎస్టేట్ గ్రూప్ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత





**ఖమ్మం, నవభూమి, సెప్టెంబర్ 7:** ఎస్ ఎస్ రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పరిసరాల్లో ముంపు బాధితులకు ఆదివారం నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ గ్రూప్ చైర్మన్ ఏలూరు రాము మాట్లాడుతూ..... తమ రియల్ ఎస్టేట్ సంస్థ ద్వారా సుమారు 100 మంది ముంపు ప్రాంత బాధితులకు రెండు లక్షలు విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. అకాల వర్షాల వల్ల ఖమ్మం పూర్తిగా జలమయమై చాలామంది నిరాశ్రయులయ్యారన్నారు. వారికి ఎంత చేసినా తక్కువేనని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ముంపు ప్రాంత బధితులను ఆదుకోవాలని కోరారు. తమ రియల్ ఎస్టేట్ సంస్థ ద్వారా తమకు తోచిన సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సంస్థ ప్రతినిధులు కుర్ర పాపారావు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మున్నేరు వరద బాతులకు ఆర్థిక సాయం



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 8:** గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల సర్వం కోల్పోయిన వడ్డెర సంఘం కులస్తులను ఆదుకునేందుకు వడ్డెర సంఘం ముందుకొచ్చింది. ఆదివారం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇటీవల నూతనంగా ఎన్నికైన గుంజా శ్రీను, సెక్రటరీ కూరాకుల మల్లికార్జున్ ప్రకాష్ నగర్ మున్నేరు వరద బాధితులైన వడ్డెర సంఘ సభ్యులకు నష్టాన్ని అంచనా వేసి పంపింగ్ వెల్ రోడ్ పెద్దమ్మ గుడి దగ్గర ఒక్కొక్క కుటుంబానికి 12 వేల రూపాయలు, 6 వేల రూపాయల చొప్పున 30 కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు గుంజా శీను మాట్లాడుతూ..... ప్రభుత్వం వరద బాధితులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీను, ఓర్స్ కృష్ణ, వేముల వీరయ్య, వల్లెపు శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలి

**నర్సాపూర్ నవభూమి:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కొల్చారంలో రెండవ రోజు ఆదివారం నాడు శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల అనిత యాదగిరి దంపతులు పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య ఘనంగా పూజలు నిర్వహించారు.

## భారత యువ శాస్త్రవేత్త డాక్టర్

# అశ్విని కుటుంబానికి బీపీ నాయక్ భరోసా

- పదివేల రూపాయల ఆర్థిక సహాయం
- అశ్విని లాంటి యువ శాస్త్రవేత్తలను కోల్పోవడం అత్యంత బాధాకరం





**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 7:** ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, వారి తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ అదివారం పరామర్శించారు. ఇక్రిసాట్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చతిస్గడ్ రాయపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న తరుణంలో వరద ముంపులో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచిన సంగతి అందరికీ తెలిసినదే. బిపి నాయక్ ముందుగా వారి చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కుటుంబానికి పదివేల



రూపాయలు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ....... అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి మద్దతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,నర్సింగ్ శ్రీనివాస్, అడపా పుల్లారావు, సంతోష్, తొగర శ్రీను, తురక అనిల్, ప్రేమ్, రమేష్ నాయక్, సూర్య, గోపి, ధనుష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలుపుతూ

# సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** భారత్ దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకి ఆదర్శమని, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ పరిధిలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పలు మండపాలను శనివారం సందర్శించి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అంద చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ, వాటిని పాటిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఉత్సవ కమిటీలు భారీ మొత్తాన్ని వెచ్చించి ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సాంప్రదాయమని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగించి, పలువురికి ఆదర్శంగా నిలవాలని, పోలీసు, రెవిన్యూ శాఖల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలకు హాజరైన కూనంనేని నీ కమిటి సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నారటి ప్రసాద్, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, కోరే కృష్ణ, జకరయ్య, లాల్ పాషా, విజయ్, వేములపల్లి రాజశేఖర్, ఎరుకుల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, శెట్టి చేరాలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.









# పల్లె దవాఖానకు నూతన భవనం మంజూరు చేయాలని డిప్యూటీ సిఎంకు వినతి


## -సిపిఐ నాయకులు బొడ్డుపల్లి, కొంగర



**బోనకల్, సెప్టెంబర్ 08 నవభూమి :** మండలంలోని ముష్టికుంట్ల పల్లెదవాఖానకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్ శాఖమాత్యులు మల్లు భట్టీవిక్రమార్కకు సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి బొడ్డుపల్లి, సిపిఐ గ్రామ నాయకులు కొంగర భాస్కరరావులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ముష్టికుంట్లలో వరదముంపుకు గురైన బిసి కాలనీవాసులను అదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భట్టీకి వినతి పత్రం అందజేశారు. 33 సంవత్సరాలుగా వైద్యసేవలందిస్తున్న పల్లె దవాఖాన భవనం నేడు శిథిలావస్థకు చేరుకుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉండడంతో దవాఖాన ఆవరణలో వర్షపు నీరు చేరుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు చెరువులోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు

# గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి





**తిరుమలాయ పాలెం నవభూమి సెప్టెంబర్ 8-** తిరుమలయ పాలెం గ్రామంలో గణేశుని ఉత్సవాల సందర్భంగా ఆదివారం బాబా యూత్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని అక్కడ ఏర్పాటు చేసినటువంటి స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా యూత్ కమిటీ గ్రామ నాయకులు తాటికొండ కిరణ్, పోట్ల ప్రవీణ్, పర్వతనేని నాగులు, కొల్లిచల్లం వెంకటేశ్వర్లు, సిరిగద్దే ఉపేందర్, షేక్ సైపుద్దీన్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాంబయ్యపల్లెలో చెక్కుల పంపిణీ కార్యక్రమం



**చొప్పదండి, సెప్టెంబర్ 7 (నవభూమి):** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండలం సాంబయ్య పల్లె గ్రామంలో శనివారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, కాట్న పెల్లి మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిట్టగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి 23వ పంచమ రాత్రోత్సవములు

## ■ విగ్రహ దాత గరికపాటి అంజన్ రావు - నాగరాజకుమారి దంపతులు









**అశ్వాపురం సెప్టెంబర్ 8 నవభూమి:** అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలో శనివారం శ్రీ శ్రీ శ్రీ విజయ విఘ్నేశ్వర 23వ పంచమి రాత్రోత్సవములు వినాయక కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. నవభూమి దినపత్రిక సీనియర్ జర్నలిస్టు, షాలిమార్ టూరిస్ట్, అన్సారి ట్రావెల్స్ బస్సు వారు గరికపాటి అంజన్ రావు - నాగరాజకుమారి దంపతులచే భక్తిశ్రద్ధలతో 9 అడుగుల వినాయక విగ్రహాన్ని మిట్టగూడెం గ్రామంలో వినాయక కమిటీ సభ్యుల వారికి అందజేశారు. మొదటి రోజు పూజగ అంజన్ రావు దంపతులచే శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, వినాయకుడికి గజమాల, తులసి మాల వేసి లంబోదరుడికి ఇష్టమైన కుడుములు ఉండ్రాళ్ళు, వడపప్పు, పులిహోర, పాయసం నైవేద్యం భక్తులకు ప్రసాదం అందజేశారు. గ్రామ ప్రజలందరు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరినారు. ఈ సందర్భంగా పురోహితులు భీమేశ్వర శర్మ మాట్లాడుతూ ఆది దంపతుల అయినా శివపార్వతుల ప్రథమ పుత్రుడిగా గణసేనావాహిని అధినేతగా ఆ స్వామిని కొలుస్తాం. ఆదౌ పూజ్యో గణాధిపః అని నోరారా కీర్తిస్తాం. ఎంతటి కార్యసిద్ధి అయినా తన ధ్యానం, ఆరాధనతో ప్రాప్తిస్తుంది. పరమానంద స్వరూప పరమాత్మ, అత్యంత మహామహిమాన్విత, ఓంకారరూపుడు, ప్రణవస్వరూపుడు, అంతటి ముఖదర్శనమే మనందరికీ శుభ, జ్ఞాన, మోక్షప్రదం. నిఖిల ప్రాణినాథుడైన తనను పూజిస్తే వృద్ధి, సమృద్ధి అని మహాకవి తెలిపారు. మహాగణాధిపతిని కొలుచు వారలకు కొంగు బంగారమ్ము అని పెద్దలమాట. ఇక విఘ్నం అంటే అంత రాయం. ఎటువంటి అవాంతరాలనైనా తొలగించి, అడ్డంకులన్నింటినీ నివారించి, భక్తకోటిని పరిరక్షించే స్వామి కనుకనే ప్రతీ ఒక్కరికీ అండదండ. ఆ విఘ్నేశ్వరుని గురించి గణేశ, ముద్గల, బ్రహ్మ, బ్రహ్మాండ పురాణాలతో పాటు మరెన్నో కావ్యాలు సోదాహరణంగా విపులీకరిస్తున్నాయి. ఈ విధంగా పలుకు పలుకునా తేనెలందుకున్న వినాయక స్వామి అందరివాడు, సాటిలేని మేటి రేడు. ఎవరు ఎప్పుడు ఏ పని ఆరంభించినా గణాధ్యక్ష అర్చనతోనే. నీ మూర్తికే మొదటి ప్రణామం అంటారందరూ. నీవు కొలువున్న మా మనసే నిరతమూ ఆనందధామమని నివేదిస్తుంటారు. ఊరూ వాడా వీధివీధినా రోజుల తరబడి పండగ సందడి. ఆసనం మీద ప్రతిమను ఉంచి, పాలవెల్లికి రూపుదిద్ది, పత్రితో సుందరంగా అలంకరించి, నలువైపులా పండ్లు అమర్చి, పిండివంటలెన్నింటినో సిద్ధపరచి, సమధిక ఉత్సాహంతో పరిపూర్ణ భక్తిప్రపత్తులతో పూజా కార్యక్రమాలు నిర్వర్తిస్తారని, అదేవిధంగా వినాయక చవితి రోజున చంద్రుడిని చూడటం అశుభం. ఇలా చూడడం వలన నీలాపనిందలకు గురి కావాల్సి ఉంటుంది. అయితే ఒకవేళ పొరపాటున చవితి రోజున చంద్రుడ్ని చూస్తే వినాయక వ్రత కథను చదివి.. అక్షతలను తీసుకుని తలపై వేసుకోవడం ద్వారా చంద్ర దర్శన దోషం నుండి విముక్తి పొందవచ్చు. అంతేకాదు సింహః ప్రసేన మవదీత్, సింహో జాంబవంతాహతః, సుకుమారక మారోధీ, స్తవహ్యేశ స్యమంతకః అనే మంత్రాన్ని చదవడం ద్వారా చంద్ర దోషం నుంచి విముక్తి పొందొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల రామచంద్రయ్య దంపతులు, రాజేష్ దంపతులు, వేణు గోపాల్ రెడ్డి దంపతులు, వినాయక కమిటీ సభ్యులు గజ్జల పరమానందరెడ్డి, గజ్జల దేవేందర్ రెడ్డి, గంగావరపు మధుకర్, బాలచందర్, షారుక్, బన్ను, మేకల రాంబాబు, వంగరాజు సాయి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేసీ గుప్తా జయంతి ముగింపు వేడుకలు





**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 8:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు,స్వతంత్ర సమర యోధులు,గాందేయవాది కేసి గుప్తా జయంతి ముగింపు వేడుకలను ఎర్రుపాలెం మండల కేంద్రంలో మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ వద్ద శనివారం ఘనంగానిర్వహించారు.ఎర్రుపాలెంలోని విన్సెంట్ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులను సన్మానించి, వారికి టవల్స్,బ్రెడ్, పండ్లు,మిఠాయిలు, పంచారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కొని పర్యావరణ పరిరక్షణ లో భాగంగా వాసవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.వినాయక చవితిని అందరూ సుఖసంతోషాలతో జరుపు కోవాలని కోరారు.గత 30 సంవత్స రాలుగా విద్యారంగంలో వివిధరకాలుగా సేవలు అందిస్తూ ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న ఎర్రుపాలెం గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసరావుదంపతులను వాసవి క్లబ్ సభ్యులు శాలువా కప్పిఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూపుకుంట్ల వెంకట అప్పారావు, కార్యదర్శి కేతేపల్లి నరసింహారావు,నందనం పాటి మురళి పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని వరద బాధితులకు చలవాది ప్రకాష్ ఆధ్వర్యంలో, నిత్యవసర వస్తువుల పంపిణీ




**పాల్వంచ సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని ఉలవనూరు గ్రామ పంచాయతి లో కిన్నెరసాని వరద బాధితులకు ఆదివారం సిపిఐ సూచన మేరకు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ అయన మిత్ర బృందం నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. కిన్నెరసాని వాగు ద్వారా వస్తున్న, వచ్చిన వాగుల ఉధృతి తో అక్కడ ఉన్న కుటుంబాలు కకా వికలమై దుర్భరమైన పరిస్థితులలో ఉన్నారు. వారిని, వారి కుటుంబాలని ఆదుకోవడానికి శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపు మేరకు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ అయన మిత్ర బృందం నిత్యవసర వస్తువులైన మంచినూనె, కందిపప్పు చింతపండు ఉల్లిపాయలు, పసుపు, కారం, ఉప్పు అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ మొత్తం 60 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబమునకు ఒక కిట్టు చొప్పున మొత్తం 60 కిట్లు పంపిణి చేసిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణ, గిరి, పాషా, చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్, బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, తాటికొండ సురేష్, గెల్లా శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కుక్కల బెడదను నివారించండి



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 8:** మండల కేంద్రమైన గార్లతో పాటు మండలం పరిధిలోని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా సంచరిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్న కుక్కల బెడదను నివారించాలని అయా గ్రామాలక ప్రజలు, వాహనదారులు గ్రామ పంచాయతీ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. వీధుల వెంట కొన్ని కుక్కలు గుంపులు గుంపులుగా సంచరించడం, మరి కొన్ని ప్రాంతాల్లో వింత వ్యాధి సోకిన కుక్కలు తిరుగుతున్నాయని వారాన్నారు. తమ అవసరాల కోసం మార్కెట్ కు వెళ్ళే పెద్దలు, పిల్లలు, వృధ్ధులపై ఎగబడుతూ కాటు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తాము అతలాకుతలమవుతుండగా మరో వైపు కుక్కల బెడద తమను మరింత భయాందోళనలకు గురి చేస్తున్నాయన్నారు. కుక్కల బెడదను నివారించేందుకు పంచాయతీ నిర్వాహకులు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (నవభూమి) : మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం, టేకుమట్ల గ్రామపంచాయతీ లో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు, ఏ ఈ పి ఆర్, లు ఇటీవల భారీ వర్షాలకు కూలిపోయిన ఇళ్లను సందర్శించడం జరిగింది. వర్షాల వలన జరిగిన ఆస్తి నష్టాన్ని ప్రాథమిక అంచనా వేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వినాయక చవితి పర్వదినాన్ని

# సాంప్రదాయ బద్ధంగా జరుపు కుందాం

- సనాతన సంస్కృతిని కాపాడదాం
- శ్రీకాంత్ శర్మ

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 8:** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మండపాల వద్ద నిమజ్జనం సందర్భంగా సనాతన సంస్కృతిని కాపాడాలని శ్రీకాంత్ శర్మ తన మనసులోని భావాలను ప్రకటించారు. హిందువులందరూబాధ్యతగా ఆలోచించండి.ఈద్ రోజున మసీదు ముందు ముస్లింలు మద్యం మత్తులో అసభ్యకరమైన పాటలు వేసి,నృత్యం చేయడం మనం ఎప్పుడైనా చూసామా,ఏసుక్రీస్తు ప్రార్థన మందిరాల ముందు సినిమా హీరోల ఐటం సాంగ్స్ కు క్రైస్తవులు నృత్యం చేయడం మనం ఎప్పుడైనా చూసామా.మరి జైన మతస్థులు,సిక్కులు, బౌద్ధులు తమ దేవుడి ముందు బూతుపాటలు పాడుతూ నృత్యం చేయడం మనం చూసామా చూడలేదు కదూ!ఈ మతాలన్నీ ఎంతో చిత్తశుద్ధితో తమ మతాన్ని, తమ ధర్మాన్నిగౌరవిస్తాయి. ఎందుకంటే వారు తమ సంస్కృతి కోసం తమ మతాన్ని కాపాడుకోవాలి కాబట్టి, కాపాడుకుంటు న్నారు.మరి లాంటప్పుడు, మన హిందూ మతానికి చెందిన దేవుళ్ళ ముందు చిత్తుగా మద్యం తాగి,ఆ మత్తులో అసభ్యకరమైన పాటలకు డీజే లు పెట్టి మరీ ఈ అసభ్య అర్థ నగ్న నృత్యాలు ఎందుకు ఈ కళంకం మన హిందూ సమాజంపై ఎవరు, ఎందుకు విధించారా లేక మనమే అలాచేస్తున్నామా. డీజేలపై అసభ్యకరమైన పాటలు పెట్టి కాపాడు కోవాల్సిన మన సనాతన సంస్కృతిని మనమే అవమానిస్తున్నాం,అగౌరవ పరుస్తున్నాముఎందుకు.మన పండుగలు చాలా ఉత్సాహంగా,పెద్ద ఎత్తున జరుపుకోవాలి కాదనడం లేదు.సంప్రదాయ సంగీత వాయిద్యాలు,సాంప్రదాయ దుస్తులు,మన వైభవాన్ని చాటి చెప్పే తలపాగా వంటి వాటిని ధరించి,ప్రతి హిందువుల పండుగలో మనం కనిపించాలి. అప్పుడే మన సనాతన సంస్కృతి నిలబడుతుంది. ఇతర మతస్తులు మనలా తమ మతపరమైన కార్యక్రమంలో ఎలాంటి వికృత చేష్టలు చేయరు. ఏ ఏడాదిలో హిట్ సినిమా ఉంటే ఆ ఏడాది ఆ హీరో నమూనా తాలూకు వినాయక విగ్రహం పెడుతున్నారు.వినాయక మండపాలలో చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలతో ఎటు పోతుంది సమాజం

ఎటుపోతుంది మన సనాతన ధర్మంఈ విష సంస్కృతి ఇలాగే కొనసాగితే,భవిష్యత్తులో మండపాలలో సాంప్రదాయ పురాణ గణపతి కనబడుతారా లేదు కనుక ఓ సినిమా హీరోల్లారా? దర్శక నిర్మతాలరా?మీకు బాధ్యత లేదా?మీ అభిమానులను ఇలాంటి వికృత చేష్టలను చేయకుండా ఆపడానికి సినిమా ఈవెంట్లలో అభిమానులను ఉద్దేశించి ఇది తప్పని చెప్పడానికి మీకు నోరు రావడం లేదా

ఓ ప్రవచన కర్తలరా?

ఓ పీఠాధిపతులారా?

ఓ సాదు పుంగవులారా?

ఓ రాజకీయ నాయకులారా?

ఓ మీడియా ప్రతినిధులారా?

ఈ పండుగ సమయాల్లో మీరంతా ఏమైపోతారు?

ఎందుకు మీ కంటికి ఇవి దారుణాలుగా కనిపించవు?



మనకు మన ఋషులు ధారపోసిన జ్ఞానం ఇదేనా? ఒక్కసారి ఆలోచించండి. మండపాల దగ్గర సినిమా పాటలు పెట్టకండి.వీలైతే భజనలు చేయండి లేదా ఏమీ చేయకుండా ఉండండి.బలవంతంగా చందాలు వసూలు చేసి మరీ మండపం ఏర్పాటు చేస్తున్నారు.ఎందుకు ఇలా అడగడం.మీకు శక్తి లేకపోతే పెట్టకండి.పక్క వాళ్ళని చూసి మీకు పోటీలు వద్దు.అవన్నీ మూర?పు పనులు. దయచేసి మానండి. మోరీల పైన మండపాలు, రోడ్డు మీద మండపాలు, ఒక్కో గ్రామంలో ఎన్నో మండపాలు పట్టణాలలో అయితే ఒక్కో కాలనీలో 100 మండపాలు.విపరీత పోటీ రాజకీయం అవసరమా అన్నీ వికృత చేష్టలే.చాలా జాగ్రత్తగా గమనించండి ఒక మండపం నుండి ఒక్కో మండపం పెరిగితే మనలో ఐక్యమత్యం తగ్గుతున్నట్లు ,100 మండపాల నుండి ఒక్కొక్క మండపం తగ్గుతూ ఒక కాలనిలో ఒకే మండపం, ఒక గ్రామంలో ఒకే మండపం అయితే ఐక్యమత్య%శీ% పెరిగినట్లు అవుతుంది.కనీసం ఇప్పటి నుంచైనా, గణేశోత్సవం, నవరాత్రులు మొదలైన పండుగలను సంప్రదాయ బద్ధంగా జరుపుకుందాం. మన సంస్కృతిని కాపాడుకుందాం. ఇతరులకు మార్గదర్శకంగా ఉందాం.డీజే లకు బదులుగా హిందూ భక్తి పాటలు,సంగీతం ఆధారంగా శ్లోకాలు పెట్టి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుదాం.దీన్ని సరిదిద్దడం ఒక్కరితోనే మొదలవ్వాలి.ఆ ఒక్కరు మనమే ఎందుకు కాకూడదు.ధర్మాన్ని కాపాడి దేశ భవిష్యత్తుకు పునాది వేద్దాం. ప్రతి ఒక్కరు ఈ మహాకార్యానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలి.

# దాతృత్వం చాటుకున్న సహృదయ ఫౌండేషన్ సునీత





**బూర్గంపాడు సెప్టెంబర్ 8 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి పంచాయతీ పరిధిలోని గంగ్రగౌడ్లపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీతమ్మ భర్త సమ్మయ్య, భర్త రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ మహమ్మారి కారణంగా మృతి చెందారు. ఆ మహమ్మారి క్యాన్సర్ భర్తను మింగింది చాలక భార్యను కూడా బాధిస్తోంది. ఏడాది కాలంగా హైదరాబాద్ దవాఖానలో వైద్యం పొందుతుంది. ఇటీవల హైదరాబాద్ నుంచి తన గృహానికి చేరుకుంది. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఉన్న గృహం ( తాటాకుల ఇల్లు ) నేల కొరగడం జరిగింది. విధి ఈ కుటుంబాన్ని అన్ని రకాలుగా చిన్న భిన్నం చేయగా ఓ పత్రికలో ప్రచురితం ఆయన ఈ కథనాన్ని చదివిన సోంపల్లి గ్రామ యువకుడు, సంఘ సేవకుడు బోరెం సంపత్ సహృదయ ఫౌండేషన్ తుల్లుబెల్లు సునీతకు సమస్యను వివరించగా బూర్గంపాడు తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, ఒకపక్క సహృదయ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేస్తూ మేడిజర్ల సీతమ్మకు 10వేల రూపాయల నగదును అందజేశారు సునీత. ఆపదలో ఉన్న ప్రజలకు తన వంతు సహాయం చేస్తూ కొందరి నిస్సహాయుల పాలిట ఓ మథర్ తెరిస్సాలా సేవ చేస్తూ అందరి ఆధారఅభిమానాలు పొందుతున్న సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న మేడీజర్ల సీతమ్మ. వినాయక చవితి రోజు దాతృత్వం చాటుకున్న సునీతకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుడు ఇంకా మంచి గొప్ప కార్యాలు సునీతతో చేపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దివ్యాంగులకు అన్నదానం



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 8 :** దివ్యాంగుల సేవా సదనంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి మారగాని శ్రీనివాస్ కుమారుడు శశాంక్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాస్ ఆశ్రమానికి ఐదువేల రూపాయలు విరాళంగా అందించారు. దివ్యాంగులను ఆదరించేందుకు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దివ్యాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు చూపించాలన్నారు. స్వర్ణిక చారిటబుల్ ట్రస్టు దివ్యాంగుల సేవా ఆశ్రమంలో అన్నదానం చెయ్యటం ద్వారా పుట్టినరోజు వేడుకలు నిరాడంబరంగా జరుపుకోవడం ఎందరికో మార్గదర్శనంగా ఉంటుందని సేవాసదనం నిర్వాహకులు వలపర్ల రవికుమార్ అన్నారు. ఇటువంటి పుట్టిన రోజు వేడుకలను చిరంజీవి శశాంక్ అన్నార్తుల మధ్య మరెన్నో జరుపుకోవాలని ఆశ్రమ నిర్వాహకులు లోపల రవికుమార్ అన్నారు. ప్రతి ఒక్కరు దివ్యాంగులకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ బోయినపల్లి రవి పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ రోగులకు పాలు, పండ్లు పంపిణీ



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 8:** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య జన్మదినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం గార్ల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ ను గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కత్తిరించి మిఠాయిలను పంపిణీ చేసిన అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు అందించారు. కాగా మండల యూత్ కాంగ్రెస్ సభ్యులు మండలం పరిధిలోని కోట్యా నాయక్ తండా యువత కు వాలీబాల్ కిట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాము గౌడ్, సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, షేక్ యాకుబ్ పాషా, భూక్యా బాబు లాల్, రాం సింగ్, లెనిన్, సుందర్, వీరాస్వామి, వెంకయ్య, కోలా కుమార్ గౌడ్, భూక్యా అశోక్, మండా శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. కాగా యువజన కాంగ్రెస్ సభ్యులు ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతాల్లో నిరాశ్రయులుగా మారిన 250 మంది వరద బాధితులకు ఆహార పొట్లాలు, మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, భూక్యా బాబు లాల్, శ్రీశైలం, నాగార్జున, వీరాస్వామి, రాజీవ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు గౌసుద్దీన్ ఆర్థిక సాయం

**కారేపల్లి, నవభూమి, సెప్టెంబర్8:** బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ ఆపన్న హస్తం అందించారు . వారం రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కారేపల్లి మండలం భరత్ నగర్ కాలనీకి చెందిన చలివేంద్రం లక్ష్మీనారాయణ ఇల్లు కూలిపోయింది. దాంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు .ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసు ద్దీన్ బాధితులకు అండగా నేనున్నానంటూ శుక్రవారం వారి వద్దకు వెళ్లి , 3000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మానవత్వం పరిమళించిన మంచి మనసు కు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్ ,చెవుల అనిల్, కుమార్, ఉదయ్, నరేష్, అబ్దుల్వాయిబ్, కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మరింత దృఢంగా మావో..



**(1వపేజీ తరువాయి)**ప్రాతినిధ్యం వహిస్తాయని బోధించాడు. ఈ శక్తులకు వ్యతిరేకంగా పలుమార్లు సాంస్కృతిక విప్లవం చేయాలని వివరించాడు. సోషలిస్టు దేశాలలో కార్మిక వర్గం గెలుస్తుందా? లేక పెట్టుబడిదారీ వర్గం గెలుస్తుందా? అనేది పరిష్కారం కావటానికి చాలా తరాలు గడపవలసి ఉంటుందని స్పష్టపరిచాడు. రివిజనిజాన్ని ఓడించి, ఉత్పత్తిని పెంచి, సోషలిస్టు వ్యవస్థను,ప్రజలను అన్ని విధాల రక్షించుకొనుటకు సాంస్కృతిక మహా విప్లవాన్ని నడిపాడు. భూమి దద్దరిల్లే విజయాలను సాధించాడు. ఈ మొత్తం కృషిలో మార్క్సిస్టు లెనిలిస్టు సిద్ధాంతానికి సంబంధించిన అన్ని అంశాలను కామ్రేడ్ మావో నూతన స్థాయిలో అభివృద్ధి చేశాడు. ప్రజా యుద్ధానికి సంబంధించిన వ్యూహాన్ని, ఎత్తుగడలను, గెరిల్లా పోరాటాన్ని వ్యూహాత్మక స్థాయికి అభివృద్ధి చేశాడు. నూతన ప్రజాస్వామికం, కార్మిక కర్షక మైత్రి ప్రాతిపదికపై కార్మిక వర్గ నియంతృత్వాన్ని, నిర్దిష్ట రూపాన్ని, వెనుకబడిన దేశంలో సోషలిజాన్ని నిర్మించే ఆర్థిక సూత్రాలను రూపొందించాడు. చైనా విప్లవ అనుభవాలను జోడించి మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని నూతన స్థాయికి అభివృద్ధి చేశాడు. మార్క్సిజంలోని 3 ముఖ్యమైన విభాగాలైన తత్వశాస్త్రం, అర్థశాస్త్రం, శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాలను పరిరక్షించి అభివృద్ధి చేశాడు. అవి కేవలం చైనా పరిస్థితులకు అన్వయింపు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత గల అంశాలు. ప్రపంచవ్యాప్తంగా విప్లవ పోరాటాలకు దోహదపడే అంశాలు. కేవలం చైనాకే పరిమితమై చైనాకే ఉపయోగపడే అంశాలైతే మావో ఆలోచనగా నిర్వహించవలసిన అవసరం లేదు. ఏ వస్తువైనా, ఏ క్రమమైన, ఏ సిద్ధాంతమైనా సాధారణత్వం నుండి విభజించగల ప్రత్యేకతను కలిగి ఉంటేనే దాని ప్రత్యేకతను తెలిపేటందుకు ప్రత్యేక పేరును పెట్టవలసి ఉంటుంది. ఇది సాధారణ మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంత సూత్రం. మార్క్సిజం లెనినిజం జ్ఞాన సిద్ధాంతాన్ని నూతన స్థాయికి, గుణాత్మకంగా ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడంలో మావో బోధనలకు సిద్ధాంతాలకు ప్రాధాన్యత ఉండటంవలనే మావో ఆలోచన విధానంగా పేర్కొనడం జరుగుతుంది.

చైనా కమ్యూనిస్టు పార్టీలో మితవాద అతివాద పెడదోరణులు తలెత్తాయి. లొంగుబాటు ధోరణులు, పోరాటం నుండి తప్పుకొని పోయే ప్రతిపాదనలు వచ్చాయి. వీటన్నింటినీ పార్టీలో సరైన అంతరింగక పోరాట పద్ధతులను, కేంద్రీకృత ప్రజాస్వామిక పద్ధతులను అనుసరించటం ద్వారా ఓడించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఏనాడు చీలికలకు గురి కాలేదు. చైనా పార్టీ కేంద్ర కమిటీలో తప్పుడు ప్రతిపాదనలు చేసి చివరి వరకు వాటితోటే ఉండి ఎలాంటి పశ్చాత్తాపం ప్రకటించని వారిని, క్రమశిక్షణను పాటించకుండా ద్రోహం తలపెట్టిన నాయకులని పార్టీ నుండి బహిష్కరించింది. అలాంటివారు పార్టీ శ్రేణుల నుండి ఏకాకులైనారు. చివరకు కొందరు శత్రు శిబిరంతో చేరారు. పార్టీని చీల్చే అవకాశం వారికి కలిగించకుండా జాగ్రత్తపడ్డారు. అతివాద తప్పులు చేసిన వాంగ్ మింగ్, లీలిసాన్ లాంటి ప్రముఖ నాయకులను నిరంతరం ఓపికతోను సంయమనంతోను చర్చలు జరిపి వారి తప్పులను అంగీకరించేలాగా కృషి చేసింది. చివరికి అట్లాంటి నాయకులను వారు కలిగించిన నష్టాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నుండి బహిష్కరించాలని, కేంద్ర కమిటీ నుండి తొలగించాలని చేసిన వాదనలను కామ్రేడ్ మావో తప్పని చెప్పాడు. అట్టి తప్పులు చేసిన కామ్రేడ్లను కేవలం వ్యక్తులుగా చూడరాదని,వీరు కొన్ని దోరణులకు లేదా శ్రేణులకు ప్రతినిధులని అట్టి శ్రేణులను పార్టీ క్రమంగా గెలుచుకోవాలని చెప్పాడు. తప్పుడు దోరణులకు వ్యతిరేకంగా పోరాడుతూనే అలాంటి శ్రేణులకు ప్రతినిధులుగా ఉన్న వారిని కేంద్ర కమిటీలోకి తీసుకోవాలని కామ్రేడ్ మావో ప్రతిపాదించాడు. ఆ విధంగా అతివాద పంథా నాయకులైన వాంగ్ మింగ్, లీలిసాన్ లను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. తద్వారా పార్టీ ఐక్యతను పటిష్ట పరచగలిగారు. తప్పుడు దోరణులను ఓడించారు. తప్పుడు దోరణుల ప్రభావానికి లోనైనా శ్రేణులను పార్టీ గెలుచుకోగలిగింది. అన్నింటికీ మించి చైనా పార్టీ చీలికలకు గురి కాలేదు. విప్లవోద్యమాన్ని విజయ పథంగా నడిపించగలిగారు. పార్టీ అంతరంగిక పోరాటంలో కామ్రేడ్ మావో నుండి మనం నేర్చుకోవాల్సిన మరొక ముఖ్యమైన పాఠం ఇది.

చైనా కమ్యూనిస్టు పార్టీలోనూ ప్రజా సైన్యంలోనూ ఒంటెద్దు వాదం, పిడివాదం, స్వీయాత్మక ధోరణి, ఏకపక్ష ధోరణి, అతి ప్రజాస్వామ్యం, సర్వం సమానత్వం, నిరంకుశ ధోరణి, పెత్తందారీ ధోరణి, ఉదారవాద ధోరణి, సరిదిద్దేది కాక గాయపరిచే విధంగా విమర్శించే ధోరణి మొదలు అనేక కార్మిక వర్గేతర పెట్టి బుర్జువా ధోరణులు తలెత్తాయి. వీటన్నింటినీ తొలగించడానికి కామ్రేడ్ మావో సిద్ధాంతరీత్యా అనేక వ్యాసాలు రాశాడు. ఆచరన,వైరుధ్యం, నాయకత్వ పని పద్ధతులు, కేంద్రీకృత ప్రజాస్వామ్యం, పార్టీ పని విధానాన్ని సంస్కరించడం, అధ్యయనాన్ని సంస్కరించడం లాంటి వ్యాసాలు రాశాడు. క్రింది నుండి పై వరకు శ్రేణులను చైతన్యవంతులను చేయడానికి సిద్ధాంత కృషి చేశాడు. అదే సమయంలో పార్టీ కమిటీలలో వాటిని సరిచేయడానికి పార్టీ కృషి చేసింది. పార్టీలో గల రకరకాల తప్పుడు దోరణులను తొలగించడానికి పార్టీలో పెద్ద ఎత్తున దిద్దుబాటు ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ తప్పుడు దోరణులు గల వారిపై వ్యక్తిగత విమర్శలు, దాడులు సాగించడం కాకుండా అట్టి వారిపై అతి దాడులు సాధించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాంటి తప్పుడు దోరణులు గల వారిని వాటి వలన పార్టీకి, ప్రజలకు కలిగే నష్టాలను వివరించి వాటి నుండి దూరం కావలసిన అవసరాన్ని గుర్తింపచేసేలాగా ఉద్యమం సాగించారు. దీనిలో పార్టీ శ్రేణులు మొత్తం చైతన్యతంగా భాగస్వాములయ్యారు. పార్టీ దిద్దుబాటు ఉద్యమం విజయవంతం అయ్యింది. మావో ఆలోచన విధానం మార్క్సిస్టు సిద్ధాంతం అభివృద్ధిలో నూతనదశ కామ్రేడ్ మావో ప్రజలు విప్లవాన్ని కోరుతున్నారు. జాతులు విముక్తిని కోరుతున్నాయి. దేశాలు స్వాతంత్రాన్ని కోరుతున్నాయి.అన్ని ఇవి నేటి ప్రపంచ ధోరణిగా ఉన్నాయని చెప్పాడు. ఈ మాటలు నేటి ప్రపంచంలో అక్షరసత్యాలుగా రుజువు అవుతున్నాయి. కామ్రేడ్ మావో ఆలోచన విధానాన్ని లోతుగా అర్థం చేసుకొని భారత దేశ కాలమాన పరిస్థితులకు నిర్దిష్టంగా అన్వహించుకొని ముందుకు సాగుదాం. కామ్రేడ్ మావోకు నిజమైన వారసులమవుదాం. కామ్రేడ్ మావో ఆలోచన విధానంతో మన దేశంలో ఉన్న ప్రస్తుత పరిస్థితిని మార్చడానికి కృషి చేద్దాం.

దేశంలో మోడీ ప్రభుత్వం 3 దఫాలుగా పాలన కొనసాగిస్తున్నది. అది గత రెండు దఫాల సంఘపరివార్ పాలన కన్నా భిన్నంగా ఉండబోదు. 1991 నుండి సాగుతున్న ప్రాపంచీకరణ విధానాలకు భిన్నంగా ఇది ఉండదు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభంలో ఉన్న సామ్రాజ్యవాద కార్పొరేటర్ రంగం అంతకంతకు ఎక్కువ వనరులు కొల్లగొట్టడానికి మరింత ఎక్కువ మార్కెట్లను లోబర్చుకోవడానికి అన్ని దేశాలలోనూ విపరీతంగా ప్రయత్నిస్తున్నది. ఆయా దేశాల దళారి పాలకులను మరింత లొంగ తీసుకొని కార్పొరేటీకరణ విధానాలను మరింత ఎక్కువగా అమలు చేసేలా వత్తిడి చేస్తున్నది. కార్పొరేటీకరణను పెద్ద ఎత్తున పెంచే క్రమంలో ప్రజల నుండి వచ్చే అసంతృప్తిని అణిచివేయడానికి మరింత సైనికీకరణ, బల ప్రయోగం, అణిచివేత కొనసాగుతున్నాయి. ఈ కార్పొరేటీకరణ, సైనికీకరణ వ్యూహంలో భాగమే మోడీ 3.0 పాలన. ఈ విషయం జూలై 24న ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో మరింత స్పష్టం అవుతున్నది. మొత్తం రూపాయలు 48.25 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయించినది 151 వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే దేశ జనాభాలో 60 శాతం ఆధారపడిన రంగానికి 3 శాతం నిధులు కేటాయించారన్నమాట. రైతాంగపు వ్యవసాయ రుణాల గురించి బడ్జెట్ ప్రస్తావించలేదు. మరొక ప్రక్క కార్పొరేటర్ రంగపు అప్పులు గత పది సంవత్సరాలలో రూపాయలు 14.46 లక్షల కోట్లు మాఫీ చేసింది. ఇప్పుడు మరో 10.20 లక్షల కోట్ల మాఫీకి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగంలో పంట బీమా పథకాల గురించి రైతు ఆందోళన చేసిన పరిగణలోకి తీసుకోలేదు. ప్రజలకు అవసరమైన అంశాల మీద మౌనం వహిస్తూ అమలు కాని భారీ వాగ్దానాలు చేసింది. కార్పొరేట్లకు అవసరమైన భారీ కేటాయింపులను తీసుకుంటుంది. ఈ పరిస్థితినంత పరిగణలోకి తీసుకొని కామ్రేడ్ మావో ఆలోచన విధానంతోటి భారతదేశంలో వర్గ పోరాటాలను అభివృద్ధి చేయాలి. కమ్యూనిస్టులు విప్లవకారులను ఐక్యపరిచే కర్తవ్యంగా, ఒక కీలక అంశంగా గుర్తించాలి. దేశంలో ఫాసిజాన్ని నెలకొల్పడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు చేస్తున్న కుట్రలు, కుయుక్తులకు వ్యతిరేకంగా దేశవ్యాప్త విశాల ఉద్యమాలను నిర్మించాలి. 4 లేబరు కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సమీకరించాలి. ట్రైబల్స్ భూములపైన వారి వనరుల పైన వారి అస్తిత్వం పైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలి. రకరకాల రూపాలలో సాగే కుల అణచివేతకు, వివక్షతకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్మించాలి. అంతిమంగా మావో ఆలోచన విధానంతో భారతదేశ విముక్తికై దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను అభివృద్ధి పరచడానికి కామ్రేడ్ మావో 48 వర్ధంతిని ఉపయోగించుకుందాం. భారత నూతన ప్రజాతంత్ర విప్లవానికి కృషి చేద్దాం.

**ఆవునూరి మధు**

**సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి**

## రాజకీయాల్లో పదవుల కన్నా సేవే ప్రధానం: మాజీ ఎమ్మెల్యే సండ్ర





**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 8 :** రాజకీయాల్లో పదవుల కన్నా సేవే ప్రధానమని, ప్రజాసేవకు పదవులు గీటురాయి కాదని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో బెటాలియన్ ఫంక్షన్ హాల్ లో బేతుపల్లి గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆదివారం మాజీ సత్తుపల్లి ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్ రావు పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదు అన్నారు.ప్రజాసేవ చేయుటకు పదవి విరమణ ఆటంకంకాదన్నారు. గత ఐదు సంవత్సరాల పదవి కాలంలో మండలంలో ఎంపీపీ గా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. నిరంతరం ప్రజల మధ్యలోనే ఉండాలన్నారు. మనల్ని ఆదరించిన ప్రజలకు అండగా ఉండాలన్నారు. ప్రజల ఆశీస్సులే ప్రధానమన్నారు సందర్భంగా మాజీ ఎంపీపీ దొడ్డా హైమవతి శంకర్ రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, గంగారం సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, షేక్ రఫీ, వీరపనేని బాబి, అంకంరాజు, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, స్థానిక నాయకులు మందపాటి వాసురెడ్డి, చీపు జగదీష్, సిద్ధిబోయిని సత్యనారాయణ, కలసాని గజేంద్ర రావు, చీపు బ్రహ్మం, చీపు సత్యనారాయణ, ఓరుగంటి వెంకటేశ్వరరావు, కందుల శ్రీనివాసరావు, తోట నాగరాజు, మల్లెల్లి పవన్, చందు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి



**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 8:** మండల పరిధిలోని నారాయణ పురం గ్రామంలో శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు నారాయణపురం గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నరెడ్ల నాగకార్తీక్ రెడ్డి (17) తమ కోళ్ల ఫారం షెడ్ లోవిద్యుత్ లైట్లు వెలిగించే క్రమంలో ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి నాగ మల్లేశ్వర రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.వినాయకచవితి పర్వదినాన ఈ దుర్ఘటన జరగడంతో నారాయణ పురం గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

## భారీ వర్షాల నేపధ్యంలో నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం,కలెక్టరేట్, సెప్టెంబర్ 8:** భారీ వర్షాల నేపధ్యంలో నేడు (సోమవారం) జిల్లా, మండల స్థాయిల్లో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, కలెక్టరేట్ కు గాని, మండల తహసీల్దార్ కార్యాలయాలకు గాను రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరదల్లో మృతిచెందిన యువకుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందించిన భట్టి విక్రమార్క





**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 8:** మండలంలోని భీమవరం పంచాయతీ పరిధిలోని భవానిపురం గ్రామంలో ఇటీవల వరదలలో గల్లంతై మృతి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి ప్రభుత్వం తరపున 5 లక్షల ఎక్స్ గ్రేషియాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం యువకుని తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. తుఫాను కారణంగా ఆకస్మికంగా వచ్చిన వరదల్లో ప్రమాదవశాత్తు సాంబశివరావు మరణించడం దురదృష్ట కరమని,తండ్రి రాఘవ రావుకు కుమారుడు దక్కక పోయినా కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ సాయాన్ని అందిస్తు న్నట్లు తెలిపారు.పంట నష్టం సర్వేని వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులకుసూచించారు.వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.మీనవోలు, బనిగండ్లపాడుగ్రామాల్లో వరదలలో మునిగిపోయిన వరి పొలాలను గ్రామ మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్,తహశీల్దార్ ఎం ఉషా శారద,ఎంపిడివో బి సురేందర్,ఆర్ ఐ రవికుమార్,ఏవో ఎం రాధ, విద్యుత్ ఏఈ లు అనూష,శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువళ్ల దుర్గాప్రసాద్,రాయల శేషగిరిరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి,బొగ్గుల గోవర్ధన రెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ,పాండురంగారావు, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్,శీలం ఉమామహేశ్వరి,షేక్ జానీ భాష,నాగిరెడ్డి,తదితరులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నాం

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మంనగరం , నవభూమి, సెప్టెంబర్ 8:** మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆదివారం కాల్వోడ్డు, జూబ్లీక్లబ్, రజబ్అలీ పార్క్ ఏరియా, జూబ్లీపురా, మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించి, బాధితులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరద ఎన్నడూలేని విధంగా జూబ్లీ క్లబ్ వరకు రావడానికి గల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు, చిరు వ్యాపారులతో మాట్లాడి వరద ముంపు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో లేని విధంగా వర్షం బీభత్సం సృషించిందని, పలు కుటుంబాలకు ఆస్తి నష్టం అపారంగా జరిగిందని బాధితులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జరిగిన నష్టం వివరాల సేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని చెప్పారు. మున్నేరు వరద బాధితుల సమగ్ర సమాచారం వేగవంతంగా ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఇబ్బందులు, రోడ్డులు, సైడ్ కాలువలు, విద్యుత్ లైన్ లు, వివిధ మౌలిక సదుపాయాలను ప్రాథమిక అంచనాలతో తక్షణ మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు అసాధారణ స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన సూచనల ప్రకారం మున్నేరు ఎగువన ఉన్న వర్షభావం వల్ల ముందస్తు ముప్పులను గమనించి మున్నేరు పరివాహక లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు రావాలని కోరుతూ ఇంటింటి తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దయచేసి అధికారులకు, సిబ్బందికి మున్నేరు ముంపు ప్రదేశాల స్థానికులు సహాకరించాలని కలెక్టర్ అన్నారు. రానున్న నాలుగైదు రోజులు వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జర్వం, సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ తదితరులు ఉన్నారు.





# వరద బాధితులకు అండగా...

## చిరాగ్ ఫౌండేషన్ తరపున మాజీ ఎమ్మెల్యే కందాళ

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 8:** మున్నేరు వరద భాదితులను ఆదుకునేందుకు అమెరికాలో ఉంటున్న.. మన తెలంగాణా బిడ్డలు కొల్లు క్రాంతి, కొల్లు నిషాంత్, చావ శ్రీధర్ ఏర్పాటు చేసిన చిరాగ్ ఫౌండేషన్, పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి నడుం బిగించారు. రూరల్ మండల బి ఆర్ యస్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రూరల్ మాజీ ఎంపీపీ బెల్లం ఉమా దంపతుల చేతుల మీదుగా నాయుడుపేట, జలగంనగర్, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాలలోని వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా స్వయంగా బి ఆర్ యస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తల సహాయాసహకారరాతో బాధితులందరికీ నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. గతంలో కోవిడ్ సమయంలో కూడా చిరాగ్ ఫౌండేషన్, ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న కందాళ ఉపేందర్ రెడ్డి చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుంటూ గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.









# మున్నేరు పరివాహక ప్రాంతంలో గల విద్యాసంస్థలకు నేడు సెలవు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నవభూమి,సెప్టెంబర్ 8:** మున్నేరు పరివాహక ప్రాంతంలో గల ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని అన్ని యాజమాన్య విద్యాసంస్థలకు నేడు (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మిగిలిన మండలాలలోని విద్యాసంస్థలు నేటి నుండి యధావిధిగా పనిచేస్తాయని కలెక్టర్ ఆ ప్రకటనలో అన్నారు. మండల విద్యాధికారులు తదనుగుణముగా చర్యలు తీసుకొనవలసినదిగా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు

# ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా

## పారిశుద్ధ్య చర్యలు ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు యధాస్థితికి

■ **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 8:** ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు యధాస్థితికి వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ, పోలేపల్లి, తనగంపాడు, కస్నాతండా, తీర్థాల గ్రామాల్లోని పలు ప్రాంతాలు భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయాయని ఆయన అన్నారు. 65 మంది పంచాయతీ కార్యదర్శులను ముంపు ప్రాంతాలకు కేటాయించామన్నారు. పంచాయతీ కార్యదర్శులను వారికి కేటాయించిన ప్రాంతంలోనే నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితులకు సేవలకై ఆదేశాలిచామన్నారు. 195 మంది పారిశుద్ధ్య కార్మికులు, అదనంగా 327 మంది ప్రయివేటు, ఇతర కార్మికులను సేవలకు ఏర్పాటుచేసామన్నారు. 62 ట్రాక్టర్లు, 36 ట్రాక్టర్ ట్యా%శీ%కర్లు, 31జేసిబిలు, 31 డోజర్లు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులకు వినియోగించినట్లు ఆయన తెలిపారు. వ్యర్థాల తొలగింపు, దోమల నియంత్రణ కు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ చల్లడం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నష్ట అంచనాలకు టీముల ఏర్పాటుచేసి, సర్వే ప్రక్రియ చేపట్టినట్లు ఆయన అన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుచేసి, ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా కేంద్రాలకు తరలింపు, పునరావాస కేంద్రాల్లో టిఫిన్, భోజనాలు, శుద్ధమైన త్రాగునీరు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి బాధితులకు సేవలు అందిస్తున్నట్లు ఆయన. ఇండ్ల వద్ద సాధారణ పరిస్థితులు ఏర్పడు వరకు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందవచ్చున్నారు. ముంపు బాధితులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.









# ప్రతీ ఇంటికి వరద సాయం

■ బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది

■ క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

■ తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 8 :** పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరును పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ పాల్గొన్నారు.









## మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 8:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గణేష్ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకొని మండపాలలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు.కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహానికి పూజలు,ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను పెట్టారు.ఒక్కో గ్రామంలో నాలుగు నుండి ఐదు,ఆరు విగ్రహాలు కూడా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.ఉదయం నుండే కమిటీ సభ్యులు విగ్రహ అలంకరణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.జమలా పురం గ్రామంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన బాల గణేష్ నిమజ్జన కార్యక్రమం ఆదివారం కమిటీ సభ్యులు సాంబిరెడ్డి,మహేష్ సంఘర్షణ,జీవన్, వెంకట్రావు,కౌశిక్,అచ్యుత్, పెద్దమ్మాయి,వివేక్, రాజమ్మ,సావిత్రి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## గంజాయి రవాణఆకు అడ్డుకట్ట: నిందితుల పట్టివేత

### గంజాయి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని, విలేకరుల సమావేశంలో డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ ప్రకటన



**జులూరుపాడు,సెప్టెంబర్ 08(నవభూమి ప్రతినిధి)–** గంజాయి రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తుల ను ఆదివారం జూలురుపాడు పోలీసులు చాక చక్యంగా వల పన్ని పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్ ఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో సిబ్బంది మరియు సి సి ఎస్ పోలీసుల తో సంయుక్తంగా జరిపిన దాడిలో ఇద్దరు వ్యక్తుల ను అదుపులోకి తీసుకున్నారు.ఆదివారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా ఒక కారులో గంజాయి రవాణా చేస్తున్నారని సమాచారం అందింది. కానిస్టేబుల్ ప్రసాద్,ఉపేందర్ లను గంజాయి వస్తున్న కారును కనిపెట్టుట కొరకు సివిల్ డ్రస్ లో వేచి వున్న వారికి టి ఎస్ 28 ఎఫ్ 6060 పల్సర్ మోటర్ సైకిల్, ఏ పి 28 సి కే 4500 నెంబర్ గల ఇన్నోవా వాహనాలను అనుమానించి సమాచారం ఇవ్వగా స్థానిక ఎస్ ఐ, సి సి ఎస్ పోలీసులు అడ్డుకొని తనిఖీ చేయగా సుమారు 246 కేజీల గంజాయి ప్యాకెట్లను లభించాయి.ఇద్దరు వ్యక్తులు సారపాక మండలం తాళ్ళ గొమ్మూరు కు చెందిన దుగ్గింపుడి శివశంకర్ రెడ్డి,సారపాక కు చెందిన కల్తి నాగేందర్ బాబు గా నిర్ధారించారు.విచారించగా సీలేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్ కు గంజాయి తరలిస్తున్నట్లు తెలిపినట్లు చెప్పారు. శివ శంకర్ రెడ్డి పై గతంలో పాల్వంచ,భద్రాచలం, హైదరాబాద్,మోతుగుడెం,బూర్గంపాడు, మహారాష్ట్ర తదితర చోట్ల కేసులు నమోదు అయ్యాయి.గంజాయి కేసులలో జైలు జీవితం గడిపినట్లు,బూర్గంపాడు కేసులో తప్పించుకొని తిరుగు తున్నాడు.కల్తీ నాగేందర్ బాబు భద్రాచలం పోలీస్ స్టేషన్ లో గంజాయి కేసులో జైలు జీవితం గడిపినట్లు తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో సి ఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్, సి సి ఎస్ సీఐ రమా కాంత్, ఎస్ ఐ ప్రవీణ్, హెడ్ కానిస్టేబుల్ దయానంద్,మల్లయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# జూలురుపాడు ఎస్ఐ రాణా ప్రతాప్ దీ గ్రేట్

- అర్ధ రాత్రి ప్రాణాలకు తెగించి తొమ్మిది మంది పశువుల కాపరులను 300 మేకలు,గొర్రెలు, అనేక పశువులను కాపాడిన ధైర్యశాలి
- ప్రజలు,అధికారుల నుంచి వెల్లువెత్తుతున్న అభినందనలు




**జూలురుపాడు,సెప్టెంబర్ 08(నవభూమి ప్రతినిధి)–** శనివారం అప్పుడు సమయం రాత్రి ఎనిమిది గంటల అవుతుంది.జోరువాన కురుస్తోంది.అడవికి వెళ్లిన తొమ్మిది మంది పశువుల కాపరులు 300 గొర్రెలు,మేకలు ఇతర పశు వులు గుండ్ల రేవు పంచాయతి రాంపురం,ఎలకలొడ్డు గ్రామాల వద్ద అడవిలో వాగులో చిక్కుకున్నారు.అదీ జూలూరుపాడు పోలీసులకు వచ్చిన సమాచారం...గత పది రోజులుగా బంగాళాఖాతం లో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా రాష్ట్రం లో కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి జిల్లా ముఖ్యంగా ఖమ్మం నగరం మునిగి ప్రజల జీవనం అస్తవ్యస్తం అయింది.అనేక మంది అశు వులు బాసారు. నదులు,వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు అలుగు పారు తున్నాయి.మండలం లో అనేక గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించింది. వర్షాలు తగ్గి తెరిపిస్తుందనుకుంటున్న సమయంలో శనివారం సాయంత్రం ఒక్క సారి గా భారీ వర్షాలు మొదలయ్యాయి.రెండు గంటల వ్యవధిలో మండలం లో వాగులు పొంగి దాటటానికి వీల్లేకుండా ప్రమాదకరం గా మారాయి.పడమట నరసాపురం బేతాళ పాడు గ్రామాల మధ్య తుమ్మల వాగు, పెద వాగు ఉధృతంగా ప్రవహించాయి. చింతల తండా గ్రామం చుట్టూ నీరు చేరింది. పొలాలకు వెళ్లిన రైతులు ఇతర ప్రయాణికులు ఎక్కడికక్కడ చిక్కుకున్నారు.గుట్టల మీద నుంచి వచ్చే వరదకు వాగులు పొంగుతున్నాయి. చిమ్మచీకటి,వాగు ప్రవాహం ఏ స్థాయిలో ఉందో తెలియదు.చుట్టూ దట్టమైన అడవి రవాణా కు అనువుగా లేని రహదారి. ఎస్ ఐ రాణా ప్రతాప్ బదిలీ పై



మండలానికి వచ్చి మూడు నెలలు కూడా కాలేదు.మండలాన్ని భౌతికం గా చుట్టి వచ్చినప్పటికీ అడవి ప్రాంత ఆనుపానుల పై అవగాహన తక్కువ. అయినప్పటికీ తక్షణమే తన సిబ్బందిని అప్రమత్తం చేశారు.రాత్రి 10 గంటల సమయంలో వాగు ప్రవాహంలో ప్రాణాలు పణంగా పెట్టి చాకా చక్యంగా తాడు సహాయంతో తొమ్మిది మంది పశువుల కాపరులను గొర్రెలు మేకలను ప్రాణాలతో కాపాడి రక్షించారు. ఈ సమాచారం అర్ధ రాత్రి సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా వైరల్ కావటంతో అనేక మంది ప్రజలు ఎస్ ఐ రాణా ప్రతాప్,తన సిబ్బంది సేవలను కొనియాడారు.అధికారులు అభినందించారు.

### వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు గృహాలు పశు సంపద

# వివరాలు నివేదికలను పరిశీలించి పంపించండి

- సెర్ప్ సీఈవో జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్





**వికారాబాద్, సెప్టెంబర్ 8 నవభూమి జిల్లా ప్రతినిధి–** వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, గృహాల, పశు సంపద వివరాల నివేదికలను సమర్పించాలని సెర్ఫ్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు

ఆదివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వర్షాల వల్ల జరిగిన నష్టాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నష్టపోయిన రైతుల వివరాల నివేదికలను సమర్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఏ ఒక్కరు కూడా నష్టాల వివరాలను నమోదు చేయలేదు అనే ఫిర్యాదులు రాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు , ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ భవనాలతో పాటు పశు సంపద నష్టాలను కూడా సమర్పించాలని ఆమె సూచించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలను కూడా పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు నివేదికలు తయారు చేయాలని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టాల నివేదికలు సమర్పించాలని ఆమె తెలిపారు. జిల్లాలోని చెరువులు, కుంటల వివరాలను ఇరిగేషన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు భూములను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు ముందుగా సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా అధికారులు మొక్కల కుండీలతో సాదరంగా ఆహ్వానించారు అనంతరం వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని పంట నష్టాలను అధికారులతో కలిసి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ పరిశీలించారు. పంట నష్టం పై తెలుసుకోవడానికి అధికారులు గ్రామాల్లోకి వస్తున్నారా అని ఆమె రైతులను అడిగి తెలుసుకోగా, అధికారులు పొలాల వద్దకు వచ్చి తెలుసుకుంటున్నారని ఆమెకు తెలిపారు.

# సౌమ్యుడికే టీపీసీసీ పట్టాభిషేకం..

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ కుమార్ గౌడ్ అత్యంత సమర్థవంతుడు, సౌమ్యుడని, రాజకీయంగా అన్ని విధాల అభివృద్ధి చెందాలని, టిపిసిసి పగ్గాలు మహేష్ కుమార్ గౌడ్ ఇవ్వడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపిక సరైనదేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి ప్రతినిధి నందమూని దత్తాత్రేయ ముదిరాజ్ ఆకాంక్షించారు. నూతన టిపిసిసి అధ్యక్షుడిగా ఎంపికైన మహేష్ గౌడ్ ఎన్నిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారనీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని గుర్తు చేశారు. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారనీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 , 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారనీ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారని పేర్కొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్థవంతంగా చేపట్టాలి

## జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్



**ఖమ్మం,నగరం, నవభూమి, సెప్టెంబర్ 8:** ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా అటవీ అధికారి ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టే సిబ్బందికి లైఫ్ జాకెట్లు, స్పీకర్లు జిల్లా అటవీ అధికారి ఛాంబర్ లో పంపిణీ చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, బాధలో ఉన్న ముంపు బాధితులకు మేమున్నాం అంటూ రక్షణ కల్పించి, వారిలో మనోస్థైర్యం నింపాలని అటవీ అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మంనగరం, నవభూమి, సెప్టెంబర్8:** వరద ముంపు బాధితుల కోసం దంసలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పునరాదశ కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపు బాధితులతో వారికి ప్రభుత్వం చేపడుతున్న సహకారాలపై ఆరా తీశారు. ముఖ్యంగా ముంపు బాధితులకి సమయానికి ఆహారం అనారోగ్యం ఏర్పడితే అందిస్తున్న వైద్య సేవలు గురించి బాధితులతో మాట్లాడారు. ఈ సమయంలో బాధితులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారాలపై ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. మంచి ఆహారాన్ని సరైన వైద్యాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని వారు ఉపముఖ్యమంత్రి కి చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వారితో మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వమని ఈ ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందని వారికి ధైర్యం చెప్పారు. మీకు ఎటువంటి ఇబ్బందులు అయినా సమస్యలైనా ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే చెప్పాలని బాధితులకు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అధికారులు, తదితరులు ఉన్నారు.







# ఇది ప్రజల ప్రభుత్వం

- వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకడం
- ఖమ్మం జిల్లాను ముంచెత్తుతున్న వర్షాలు పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- కట్టలు తెగుతున్న చెరువులు
- భారీగా ముంపుకు గురైన పంట పొలాలు, ఇండ్లు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టు విక్రమార్క విస్తృత పర్యటన



**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్8:** రెండు రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన గండ్లు పడ్డ బ్రిడ్జిల గోడలపై నుంచి ధైర్యంగా నడుచుకుంటూ వెళ్లిన ఉపముఖ్యమంత్రి దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలంటూ ఆదేశాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం ఆవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కల గడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మరో మన రాష్ట్ర కేంద్రాల్లో డిప్యూటీ సీఎం ఏర్పాట్లను పరిశీలించారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం అర్బన్ మండలం, దోమసాలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను ఆదేశించారు. వారి వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. లిఆదివారం మధుర నియోజకవర్గంలో విస్తృత పర్యటనలి భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు , చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతి చెందిన రెండు బాధ్యత కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఆరడుగుల మేర మట్టితో నింపాలని, చదువులో దెబ్బతిన్న కాలువను పునర్ నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు నీట మునిగిన పంట పొలాలను తెగిపోయిన రోడ్డును పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. వాగుల నుంచి వంకల నుంచి ఉద్దతంగా ప్రవహిస్తున్న నేటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగతున్నాయి. తుమ్మలమ్మ చెరువు, మూడు నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మ తికేపల్లి గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ తోసి రాజని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు. వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మతికేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశీలించారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధుర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీళ్లు ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధుర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన ఐదు లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి 5 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.







